

# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

ఆదివారం | 19 | మే | 2024

పేజీలు: 5

## స్వామివారి కల్యాణానికి
# మంత్రి ఉత్తమ్‌కి ఆహ్వానం



కోదాడరూరల్, మే 18 (ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని ఎర్రవరంలో కొలువుదీరిన దూళ్లగుట్ట శ్రీబాల ఉగ్రలక్ష్మీ నరసింహా స్వామి కల్యాణ మహెూత్సవ వేడుకలకు మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి. ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి హాజరుకావాలని కోరుతు ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం వారికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 21 నుండి 23 వరకు కల్యాణ వేడుకలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రికి తెలిపారు. కల్యాణ వేడుకలను హాజరవుతానని మంత్రి తెలిపారన్నారు. ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు భాషబోయిన భాస్కరావు, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, షేక్. లతీఫ్, వేమూరు మధు, వీరేపల్లి నాగేంద్రప్రసాద్. బెల్లంకొండ ఉపేందర్, రావుల వెంకటేశ్వర్లు, వల్లెపు సుదర్శన్. వెంకటేశ్వర్లు ఉన్నారు.



# జూన్ 9న గ్రూప్ 1
# ప్రిలిమినరీ పరీక్ష

## బయోమెట్రిక్ విధానంలో అభ్యర్థుల హాజరు
## టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 18 (ప్రజాజ్యోతి):జూన్ 09న నిర్వహించే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని జిల్లాల కలెక్టర్లు సన్నద్ధం కావాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు,రీజనల్ కోఆర్డినేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు జిల్లా ఎడిషనల్ ఎస్పి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టీజిపిఎస్సి చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 9న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించు గ్రూప్ -01 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు.ఎటువంటి పొరపాట్లు జరుగకుండా, సమర్థవం తంగా నిర్వహించాలని అన్నారు.జూన్ 09న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని,చీఫ్ సూపరింటెండెంట్ మానిటరింగ్ చేసే విధంగా సి.సి. కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి రూమ్ లో విద్యుత్ సౌకర్యం,త్రాగునీరు ఏర్పాటు చేయాలని పరీక్షకు రెండు రోజుల ముందే పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి కేంద్రాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.పరీక్షా కేంద్రాల్లోని గోడలపై ఎలాంటి మ్యాపులు, పట్టికలు, గడియారాలు, ఇతరత్రా లేకుండా చూడాలన్నారు.ప్రతి గదిలో సరైన లైటింగ్,ఫ్యాన్లు సక్రమంగా జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి గదిలో సీసీ కెమెరా

..మిగతా 2లో

## శాసన మండలి ఉప ఎన్నికలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తప్పనిసరి
### జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 18 (ప్రజాజ్యోతి):వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లాలో శాసనమండలి పట్టబద్రుల ఉప ఎన్నికల్లో పోటీలో ఉన్న అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనల పరిధి దాటకుండా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉంటుందని అన్నారు.అభ్యర్థులు నిర్వహించే ర్యాలీలు,సభలు,సమావేశాలకు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని వారి ప్రసంగాలలో ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని అన్నారు.ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయవద్దని అన్నారు.ముందస్తు అనుమతి లేకుండా ఇతరుల ఇండ్ల గోడలపై రాతలు రాయటం,హెూర్డింగులు ఏర్పాటు చేయడం వంటివి చేయవద్దని అన్నారు.సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచే విధంగా పోస్ట్ లు పెట్టరాదని అన్నారు.ఎన్నికలకు సంబంధించి ఏదైనా ఫిర్యాదులు చేయవలసి వస్తే సి-విజిల్ యాప్ ద్వారా పిర్యాదు చేయవచ్చని అన్నారు.

## గ్రామాలలోని చెరువుల మట్టిని అక్రమంగా తరలిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలి
### పరిమితి మించి తవ్వకాలు ప్రమాదకరంగా ఏర్పడుతున్న గుంతలు
### ఎఐఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము

2



## 550 బస్తాల పిడిఎస్ బియ్యం ను తెప్పలమడుగు స్టేజి వద్ద అమ్మ రైస్ మిల్లులో ఒక లారీని పట్టివేత

### మరొక లారీని హాలియా పోలీస్ స్టేషన్ వద్ద పట్టివేత

2





## జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష

మొదటి పేజీ తరువాయి...

ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలన్నారు.దివ్యాంగులైన అభ్యర్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ ను కేటాయించాలని పరీక్ష కేంద్రం ఆవరణలో సుమారు మూడు కిలోమీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరుచుకోకుండా చూడాలని,144 సెక్షన్ విధించి 100 మీటర్ల దూరం వరకు ఇతరులను రానివ్వకూడదని పేర్కొన్నారు.అత్యవసర చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేసి,ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.కచ్చితంగా మహిళలను పరిశీలించేందుకు మహిళా కానిస్టేబుల్ ను విధులలో ఉంచాలని ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించి సెల్ ఫోన్లు,స్మార్ట్ వాచీలు బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతించవద్దని పేర్కొన్నారు.అభ్యర్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడకుండా పోలీసు శాఖ నుంచి ఎస్ హెచ్ ఓ స్థాయి అధికారి పరీక్ష పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షించాలని తెలిపారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్ట్రాంగ్ రూమును ఏర్పాటు చేసి క్లోజ్డ్ వాహనంలో పోలీస్ ఎస్కార్ట్ ద్వారా ప్రశ్నాపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించాలని పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ ఎస్కార్ట్ ద్వారా తిరిగి స్ట్రాంగ్ రూమ్ కు ప్రశ్నపత్రాలను తరలించాలన్నారు.రీజనల్ కోఆర్డినేటర్ రూట్ అధికారులను నియమించి పరీక్ష జరిగే రోజు రూట్ అధికారులకు వారి వారి రూట్లలో పంపించాలని తెలిపారు.బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదు చేసుకోవడం జరుగుతుందని ప్రతి అభ్యర్థి బయోమెట్రిక్ అనుసరించాలని అన్నారు.రీజనల్ కోఆర్డినేటర్ లు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడానికి సిబ్బంది నియమించి వారికి తగిన శిక్షణ ఇవ్వాలని కోరారు.అభ్యర్థులను పరీక్ష కేంద్రాల లోపలికి ఉదయం 09:30నుండి అనుమతించాలని అభ్యర్థులు చెప్పులు మాత్రమే వేసుకొని రావాలని అన్నారు.ఓఎంఆర్ షీట్ నింపడంలో అభ్యర్థులు హాల్ టికెట్ లో పేర్కొనబడిన సూచనలు క్షుణ్ణంగా పరిశీలించుకుని పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు.పరీక్షకు ముందు బబ్లింగ్ గురించి అభ్యర్థులకు తెలియజేసి,టి.జి.పి.ఎస్.సి.నియమ,నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు.అన్ని శాఖలు సమన్వయంగా పనిచేసే గ్రూప్ 01 ప్రిలిమినరీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని టిజి పి ఎస్ సి చైర్మన్ సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,మొత్తం 9,725 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని వన్ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎడిషినల్ ఎస్పీ నాగేశ్వరరావు,ఈ సూపర్డెంట్ పద్మారావు తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి బాలుడు మృతి

**బాలుడి కోసం గాలిస్తున్న ఫైర్ సిబ్బంది**

తిరుమలగిరి మే 18 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని పాలపు చంద్రశేఖర్ వ్యవసాయ బావిలో పడి చిన్నారి శ్రీకాంత్ సన్నాఫ్ వెంకటేష్ వయసు 12 సంవత్సరాల బాలుడు మృతి భావి సుమారు 30 అడుగుల లోతు ఉండే నీటిమట్టం ఎక్కువ ఉండడం వలన బాలుడి కోసం గాలింపు చర్యలు చేస్తున్న ఫైర్ సిబ్బంది ఫైర్ ఎస్సై స్థానిక ఎస్ఐ కే సత్యనారాయణ గౌడ్ సిహెచ్ శ్రీనివాస్ ట్రైనింగ్ అధికారి లీడింగ్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ నాయక్ కృష్ణ ఇంకా బాలుడు ఆచూకీ లభించలేదని తెలిపారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవి సెలవులు కావడంతో చిన్నపిల్లలను వ్యవసాయ బావులు వద్దకు పంపకూడదని ఈతరాన్ని పిల్లలను తండ్రి దండ్రులు జాగ్రత్త చూసుకోవాలని కోరారు



## గ్రామాలలోని చెరువుల మట్టిని అక్రమంగా తరలిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలి

**పరిమితి మించి తవ్వకాలు ప్రమాదకరంగా ఏర్పడుతున్న గుంతలు....!!**
**ఎఐఎఫ్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము**

మిర్యాలగూడ, మే 18,( ప్రజా జ్యోతి ) : జిల్లాలో అనేక గ్రామాల్లోని చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము డిమాండ్ చేశారు. శనివారం మిర్యాల గూడ పట్టణంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలోని చెరువులన్నీ నీరు లేక ఎండిపోవడం జరిగిందని దీన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది దళారులు, ఇటుక బట్టీల వ్యాపారులు చెరువులో ఉన్నటువంటి మట్టిని అక్రమంగా తరలించడం జరుగుతుందన్నారు. వాస్తవంగా గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి అనుమతి తీసుకుని, గ్రామంలోని రైతులు మట్టిని తరలించుకోని పొలాలలో సేద్యం చేసుకోవడానికి వినియోగించుకునే హక్కు ఉంటుంది కానీ అదేవిధంగా ఇతర అవసరాల నిమిత్తం ఎవరైనా తీసుకుని వెళ్లాలి అనుకునే సందర్భంలో మైనింగ్, నీటిపారుదల శాఖాధికారుల, గ్రామపంచాయతీ కార్యదర్శి పర్మిషన్ తో క్యూబిక్ మీటరుకు కొంత నామమాత్రపు రుసుము చెల్లించి మట్టిని కొన్ని నియమాల ప్రకారం కొన్ని మీటర్ల పరిధి మేరకే తవ్వవలసి ఉంటుందన్నారు. కొంతమంది రైతుల ముసుగులో మట్టి వ్యాపారులు దీన్ని అదునుగా తీసుకొని జెసిబిలతో నియోజకవర్గ పరిధిలోని పలు




గ్రామాలలో విపరీతంగా చెరువులలో నుండి మట్టిని అక్రమంగా తరలిస్తూ ప్రమాదకరస్థాయిలో గుంతలు పడే విధంగా తవ్వకాలు చేపడుతున్న పరిస్థితి ఉందన్నారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న దళారుల పైన స్థానిక ప్రజాప్రతినిధులు, నీటిపారుదల శాఖ, మైనింగ్ శాఖ అధికారులు అదేవిధంగా రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి అక్రమంగా చెరువు మట్టిని తరలించే వారిపైన చర్యలు తీసుకొని చెరువుల హద్దులను, ఉనికిని కాపాడాలని కోరుతున్నామన్నారు.

కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఎండి.జలీల్ బాబా, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చెన్నబోయిన నర్సమ్మ, మండల నాయకులు టింగికారి పద్మ, యువజన సంఘం జిల్లా నాయకులు కూరపాటి మహేష్, విద్యార్థి సంఘం జిల్లా నాయకులు ఉబ్బపల్లి మురళి పాల్గొన్నారు.

## 550 బస్తాల పిడిఎస్ బియ్యం ను తెప్పలమడుగు స్టేజి వద్ద అమ్మ రైస్ మిల్లులో ఒక లారీని పట్టివేత

పెద్దవూర మే 18(ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని గురువారం మధ్యాహ్నం నల్గొండ పోలీస్ టాస్కోర్స్ విభాగం వారికీ మరియు పెద్దవూర ఎస్సై కి వచ్చిన సమాచారం మేరకు పెద్దవూర మండలం లోని తెప్పలమడుగు గ్రామ శివారులో గల అమ్మ రైస్ మిల్ లో పిడిఎస్ బియ్యంను అక్రమంగా కలిగి వున్నారని తెలియగా వెంటనే పోలీస్ వారు రైస్ మిల్ వద్దకు వెళ్ళి అందులో తనిఖీ నిర్వహించగా ఒక లారీ లో 550 బస్తాల పిడిఎస్ బియ్యం కలదు. అట్టి విషయంలో పెద్దవూర పీఏస్ నందు కేసు నమోదు చేసుకొని విచారణ నిర్వహించగాసివిల్ సప్లై విభాగంలో సరుకుల పంపిణీకు సంబంధించి కాంట్రాక్టర్ గా పని చేస్తున్న కందుల వెంకటరమణ మరియు మండలంలోని తెప్పలమడుగు గ్రామ శివారులోని అమ్మ రైస్ మిల్ యొక్క ఓనర్ అయిన మలిగిరెడ్డి రామానుజ రెడ్డి సివిల్ సప్లై విభాగంలో స్టేజ్ టు కాంట్రాక్టర్లుగా పనిచేస్తున్న బూరుగు శ్రీనివాస్ లు మరియు కుక్కడం రమేష్ అను వారు కలిసి నల్గొండ లోని ఎస్ డబ్ల్యూసి గోదాంలో ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ గా పనిచేస్తున్న లింగాల మల్లేష్ మరియు శ్రీకాంత్ వారితో కలిసి ఒక పథకం ప్రకారం ఎస్ డబ్ల్యూ సి గోదాం నుండి మండలాల్లోనే ఎం.ఎల్.ఎస్ పాయింట్ కు తరలించే బియ్యంను దొంగ సర్టిఫికెట్లు తయారుచేసి,ఎం ఎల్ ఎస్ పాయింట్ కు తరలిస్తున్నట్లు కాగితాలు సృష్టించి పిడిఎస్ బియ్యం ను లారీల్లో లోడ్ చేసి వాటిని ఎంఎల్ఎస్ గోదాంకు తరలించకుండా బూరుగు శ్రీనివాసులు వద్ద పనిచేస్తున్న ఎడ్ల, ఆంజనేయులు అతని లారీలో తేదీ 15. 05.2024



బుధవారం నాడు ఒక లోడ్ ను మరియు 16.05.2024 గురువారం రోజున రెండు లారీ లలో నల్గొండ లోని ఎస్ బ్ల్యుసి గోదాం నుంచి నేరుగా ఎం ఎల్ ఎస్ రామానుజన్ రెడ్డి యొక్క అమ్మ రైస్ మిల్ కి తరలించి వాటిని వేరే బ్యాగులలో ప్యాక్ చేసి తిరిగి ప్రభుత్వంకి అమ్ముటకు గాను తయారు చేస్తున్నారు. అందుకు మిల్లులో అకౌంటెంట్ గా పని చేస్తున్న వెంపటి సంతోష్ కుమార్, క్యాషియర్ గా పని చేస్తున్న లింగంపల్లి సైదులు,అనువారు సహకరిస్తున్నారు. తేదీ 16 05. 2024 రోజున బియ్యం నింపుకొని ఎడ్ల ఆంజనేయులు,అమ్మ రైస్ మిల్లు వద్దకు రాగా నల్లగొండ టాస్క్ ఫోర్స్ అధికారులు మరియు పెద్దవూర పోలీసు వారు అట్టి విషయాన్ని తెలుసుకుని పిడిఎస్ బియ్యంను అన్లోడ్ చేస్తుండగా పట్టుబడి చేసినారు. ఇంకొక లారీని హాలియా పోలీస్ లు పట్టుబడి చేయడం జరిగింది. ప్రభుత్వం ద్వారా ప్రజలకు వెళ్లవలసిన రేషన్ బియ్యం ను ఒక పథకం ప్రకారం పక్కదోవ పట్టించి అమ్మ రైస్ మిల్లులో పెట్టి మిల్లుకు సంబంధించిన బ్యాగులో తిరిగి వాటిని నింపి వాటిని అమ్ముతూ లాభాలు మోసం చేస్తున్నారు. పిడిఎస్ బియ్యం తరలిస్తున్న లారీ ను మరియు కాగితాలను అలానే 749 బస్తాల బియ్యం తో పాటు విడి బియ్యంను స్వాధీనం చేసుకుని పౌర సరఫరాల వారికి అప్పజెప్పనైనది.ఈరోజు లింగాల మల్లేష్, వెంపటి సంతోష్ కుమార్, సైదులు, ఎడ్ల ఆంజనేయులు అను వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనది. మిగతావారు పరారీలో కలరు. ఇంకా కేసు విచారణ లో కలదు అని పెద్దవూర ఎస్సై వీరబాబు తెలియజేశారు.

# కోదాడలో మొట్టమొదటిసారిగా ఫుల్ టైం న్యూరో వైద్య సేవలు

**పూర్తి వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో రోగులకు సేవలు అందించాలి- నాణ్యమైన వైద్య సేవలతో పేరు తెచ్చుకోవాలి డాక్టర్ జాస్తి సుబ్బారావు-**



కోదాడ టౌన్ మే 18 ( ప్రజా జ్యోతి): కోదాడ పట్టణంలో మొట్టమొదటిసారిగా ఫుల్ టైం న్యూరో ఫిజీషియన్ అందరికీ అందుబాటులో 24 గంటలు న్యూరో ఎమర్జెన్సీ వైద్య సేవలు వినూత్న న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నగరాలకు ధీటుగా కోదాడలో అత్యాధునిక వైద్య పరికరాలతో కార్పొరేట్ స్థాయిలో న్యూరో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ పట్టణ సీనియర్ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూమ్ పక్కన డాక్టర్. వై శివ రోజా నూతనంగా ఏర్పాటు చేసిన వినూత్న న్యూరో సూపర్ స్పెషాలిటీ వైద్యశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైద్య సేవలు పూర్తి వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో ప్రజలకు అందించాలన్నారు. నాణ్యమైన వైద్య సేవలతో వినూత్న న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పేరు సాధించాలన్నారు. వైద్యశాల డాక్టర్ వై శివరోజా మాట్లాడుతూ తమ వైద్యశాలలో 24 గంటలు న్యూరో ఎమర్జెన్సీ వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు వైద్యశాలలో అత్యాధునిక పరికరాలతో ఎన్ సిఎస్, ఈఎన్ఎం జి, ఆర్ ఏన్ఎస్, విఈపి, బి ఏ ఈ పి పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్. ప్రమీల శ్రీపతి రెడ్డి, డాక్టర్ వి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ బివిఎస్ ప్రసాద్ వైద్యశాల ఇన్చార్జి మహేందర్, మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ కమలాకర్, డాక్టర్ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే బిఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయండి

తిరుమలగిరి మే 18 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో నేడు జరిగే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహ సమావేశాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి కోరారు శనివారం నాడు మున్సిపల్ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఇందుకోసం తిరుమలగిరి తో పాటు నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహాక సమావేశాన్ని కి మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ తో పాటు ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరుకానున్నారని అన్నారు ఈ సమావేశానికి మండలం పరిధిలోని అన్ని గ్రామాల టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు పట్టభద్రులు హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి తెడ్డు భాస్కర్ జిల్లా నాయకులు దుపటి రవీందర్ మాజీ గ్రంథాలయం పరిషత్ చైర్మన్ మేడపు సురేందర్ మాజీ సర్పంచులు ధారావత్ దేవా నాయక్ యాకోబు నాయక్ ఎర్ర గణేష్ కందుకూరి బాబు గీలకత్తుల నాగరాజు కారుపోతుల నరేష్ తదితరులు పాల్గొన్నారు





## భువనగిరి కోర్టులో చేరిన వరద నీరు

**వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి**

భువనగిరి,మే 18 (ప్రజాజ్యోతి): గత వారం కుంభ వృష్టి కారణంగా భువనగిరి కోర్టులోకి విపరీతంగా నీరు చేరి కోర్టు ప్రాంగణం మరియు న్యాయ మూర్తుల,నివాస గృహ సముదాయం లో నీరు చేరి బురదతో ఇబ్బందికి గురి అయిన,దానిపై శనివారం భువనగిరి మునిసిపల్ కమీషనర్ రామంజుల రెడ్డి మరియు డి.ఇ.కొండల్ రావులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ,జయరాజు సమావేశమై,తదుపరి కోర్టులోకి నీరు చేరిన పరిస్థితి,కాలువల పనితీరును,పరిశీలించి,కోర్టు ముందర,మరియు చుట్టూత కాలువలలో,చెత్త పేర్కొని సరిగ్గా నీరు వెళ్లక కోర్టు భవన ములలోకి మురుగు నీరు వస్తుందని గుర్తించారు.ఇట్టి మురుగు,నీరు బయటకు వెళ్ళటానికి పైపుల నిర్మాణం, కాలువల శుద్ధికి తక్షణ చర్యలు తీసుకుంటామని న్యాయ మూర్తికి,కమీషనర్ హామీ ఇచ్చారు.వీరితోపాటు ప్రధాన, సీనియర్ సివిల్ జడ్జి వి. మాధవిలత,ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు హరినాథ్, కార్యదర్శి కె.కృష్ణ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.





## నిత్యవసర వస్తువులు అందజేసిన పార్వతిపుత్ర హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్

**కొడుకు లేని కుటుంబాన్ని పరామర్శించిన హెల్పింగ్ హాండ్స్ సభ్యులు**

దేవరకొండ, మే 18(ప్రజా జ్యోతి ) ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఎద్దు కిరణ్ కుటుంబాన్ని మన పార్వతీపుత్ర హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ బృందం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వివరాలుకెళితే నేరడుగొమ్ము గ్రామానికి చెందిన ఎద్దు దశరతం లచ్చమ్మ దంపతుల కుమారుడైన ఎద్దు కిరణ్ (28) అనుమానాస్పదంగా మృతి చెందాడు అతను జోమాటో లో పని చేసుకుంటూ వారి కుటుంబాన్ని పోషించేవాడు అతని మరణం వారి కుటుంబానికి తీరాని లోటు వారికి ఉండానికి కూడా ఇల్లు కూడా లేని దిన పరిస్థితిలో ఉన్నారు అని గ్రామస్తులు మన పార్వతి పుత్ర హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ నీ సంప్రదించడం జరిగింది వెంటనే నేరడుగొమ్ము లో వారి నివాసం ఉంటున్న ఆ కుటుంబాన్ని పరమర్శించి వారికి మనో ధైర్యాన్ని అందించి మన ఫౌండేషన్ తరుపున వారికి నిత్యావసర వస్తువులు అందించడం జరిగింది. కుటుంబ సభ్యులు హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరీష్ చారీ, శంకర్ ఆంజి,యుగేందర్,జనార్ధన్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన గొర్రెలకు చికిత్స



చింతలపాలెం మే 18 (ప్రజా జ్యోతి) :- మండలంలోని యర్రకుంట తండా గ్రామంలో అనారోగ్యానికి గురైన గొర్రెలు, మేకలను సూర్యాపేట జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ పెంటయ్య శనివారం పరిశీలించారు. యర్రకుంట తండా చెందిన వాంకుడోతు బాలాజీ, బొడ్క, యలమంద కు చెందిన 200 గొర్రెలు, మేకలు మేతకు వెళ్లి వచ్చి అస్వస్థత కు గురై 5 మేకలు చనిపోయాయి. రైతులు వెంటనే పశు వైద్యులు డాక్టర్ మధును సంప్రదించగా ఆయన చికిత్స అందించారు. 30 పైగా మేకలు బాగా అనారోగ్యానికి గురయ్యాయని చికిత్స అనంతరం కోలుకుంటున్నాయని తెలిపారు. నిల్వ ఉన్న నీటిని తాగడం వల్ల అస్వస్థతకు గురై ఉండవచ్చని నీటి నమూనాలను సేకరించి హైదరాబాద్ ల్యాబ్ కు పంపించమని అని తెలిపారు. నిల్వ ఉన్న నీరు త్రాగడం, బీడు భూముల్లో జొన్న జాతికి చెందిన పిలకలను మేకలు తినకుండా చూడాలని డాక్టర్ పెంటయ్య రైతులకు సూచనలు చేశారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి.**
**నష్టపోయిన పంటలను అధికారులు వెంటనే అంచనా వేయాలి.**
**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్.**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 18(ప్రజాజ్యోతి):గత మూడు రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యం కారణంగా అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా సూర్యాపేట జిల్లాలో విస్తారంగా కురుస్తున్న అకాల వర్షాల మూలంగా ఐకెపి కేంద్రాలలో,వ్యవసాయమార్కెట్ లలో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసి పోయిందనిఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతుధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వరికి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరారు.వరి పంటతో పాటు జిల్లా వ్యాప్తంగా పండ్ల తోటలు విస్తారంగా ఉన్నాయని ముఖ్యంగా ఇటీవల వరుసగా వస్తున్న గాలి దుమ్ముల మూలంగా మామిడి, సపోటా,బొప్పాయి,తదితర పంటలు ఈదురు గాలులకు నేలమట్టమై తీవ్ర నష్టం వాటిలిందని అన్నారు.ప్రభుత్వం వెంటనే అధికారులను నష్టపోయిన వరి,ఇతర పండ్ల తోటల రైతుల వివరాలు సేకరించి తగిన విధంగా నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా స్పందిస్తున్నందున ప్రభుత్వ అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి నష్టపోయిన పంటలను అంచన అధికారులు వేసి ప్రభుత్వానికి అందించాలని రాతపూర్వక నివేదిక అందజేయాలని కోరారు.తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను కాపాడాలని ఆయన అన్నారు.సన్న రకం దొడ్డు రకం అని తేడా లేకుండా రూ.500 రూపాయలు బోనసును వెంటనే అందజేయాలని అన్నారు.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లి సైదులు,కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పల్లి నరసింహారావు,వేల్పుల వెంకన్న,దండ వెంకటరెడ్డి, కొప్పుల రజిత,వీరబోయిన రవి,మేకన బోయిన శేఖర్,ఎల్గూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటయ్య మరణం పార్టీకి తీరని లోటు

**చిలుకూరులో వెంకటయ్య మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు**



చిలుకూరు మే 18 (ప్రజా జ్యోతి ): చిలుకూరు గ్రామం కు చెందిన టీడీపీ పార్టీ సీనియర్ నాయకుడు కోడారు వెంకటయ్య ఆకస్మిక మరణం పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ నాయకులు అన్నారు. శనివారం వెంకటయ్య మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీలో ఎలాంటి పదవులు ఆశించకుండా నిజాయితీగా పార్టీకి పనిచేసిన వ్యక్తి వెంకటయ్య అని కొనియాడారు. పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు వెంకటయ్య మృతదేహం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు దొడ్డ నారాయణరావు, వైస్ ఎంపీపీ జనపనేని జానకి కృష్ణారావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సాతులూరి గురవయ్య, మాజీ సర్పంచ్ కొడారు బాబు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పిడుగు పడి ప్రమాదవశాత్తు నాలుగు మేకల మృతి

మోతె మే 18( ప్రజా జ్యోతి ): శనివారం మండల పరిధిలోని కొత్త గూడెం గ్రామానికి చెందిన సంకోజు సత్యనారాయణ చారి కి చెందిన నాలుగు మేకలను అదే గ్రామ శివారులోని తమ వ్యవసాయ పొలంలో మేకలు మేపుతుండగా ప్రమాదవశత్తు ఒక్కసారిగా పిడుగు పడటంతో నాలుగు మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. పిడుగు పడ్డ స్థలానికి సత్యనారాయణ చారి కొద్ది దూరంలో ఉండడంతో ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడ్డాడు. బాధితుడు సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మేకల అంచనా విలువ సుమారు యాభై వేల నుండి అరువై వేల వరకు ఉంటుందని తెలిపారు తక్షణమే ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కన్నీరు మున్నీరవుతూ విజ్ఞప్తి చేశారు.

# ఎన్ ఎస్ పీ కాలువ భూమి అక్రమణకు యత్నం

**చిలుకూరు మండలం రామాపురంలో ఎన్ ఎస్ పీ భూమి అక్రమణ చేసేందుకు తోలుకున్న రాళ్లు**



చిలుకూరు మే 18 (ప్రజా జ్యోతి ): చిలుకూరు మండల పరిధిలోని రామాపురం గ్రామంలో గ్రామం కు చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు ఎన్ ఎస్ పీ భూమి అక్రమాణ చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. చిలుకూరు నుండి రామాపురం వెళ్లే రోడ్డులో గ్రామ శివారులో రైస్ మిల్లుకు వెళ్లే దారిలో గల ఎన్ ఎస్ పీ భూమిని అక్రమణ చేస్తున్నారు. ఈ క్రమంలో రాత్రికి రాత్రి భూమిని వారు అక్రమణ చేసుకునేందుకు వందల సంఖ్యలో మట్టితోలి రాళ్లు పెట్టి గోడ నిర్మాణం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఈ విషయంపై గ్రామంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. మాజీ ప్రజా ప్రతినిధులు అయి ఉండి ఇలాంటి ఆక్రమణ చేయడం ఏమిటి అని అంటున్నారు. ఆ భూమి కొంత భాగంను ప్రభుత్వం క్రీడా ప్రాంగణంకు కేటాయించారు. ఈ విషయంపై తక్షణమే ఎన్ ఎస్ పీ అధికారులు స్పందించి అక్రమణదారుల నుండి ఈ భూమిని కాపాడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

# పద్మశ్రీ కూరెళ్లకు ప్రొఫెసర్ బ్రహ్మానంద సన్మానం

**పద్మశ్రీ అందుకున్న వేళ ఘన సత్కారం**
**కూరెళ్ల గ్రంథాలయ సందర్శన**



రామన్నపేట మే 18 ప్రజా జ్యోతి: పుస్తక పఠనంతో జ్ఞానం పెంపొందడమేగాక మన జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని రూపొంది స్తాయని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ బ్రహ్మానంద అన్నారు. అలాంటి పుస్తకాల గొప్పదనాన్ని ప్రపంచానికే చాటి చెబుతూ తన సొంత ఇంటినే గ్రంథాలయంగా మార్చిన ఘనత పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యకు మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఇటీవలే పద్మశ్రీ పురస్కారం అందుకున్న విఠలాచార్యను రామన్నపేట మండలం వెల్లంకిలోని వారి గ్రంథాలయంలో బ్రహ్మానంద మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.గ్రంథాలయం కోసం చేసిన కృషిని ప్రొఫెసర్ ప్రశంసించారు. కలలు, ఆశయాలు, లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి వయస్సుతో పట్టింపులేదనడంలో విఠాలాచార్య ఓ ఉదాహరణ అన్నారు. గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలన్న చిన్ననాటి సంకల్పం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. అధ్యాపకుడైన విఠలాచార్య.. తెలుగు సాహిత్యం అధ్యయనం ద్వారా ఎన్నో రచనలు చేశారని, నేటి తరం యువత, విద్యావంతులు, కవులు, రచయితలకు కూరెళ్ల ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు.

# ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 18 (ప్రజాజ్యోతి):పార్వతి దేవి అంశయైన శ్రీ వాసవి మాత 1029 వ జన్మదిన వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మూల విరాట్ శ్రీ వాసవి మాతకు,శ్రీ గణపతికి,నగరేశ్వర స్వామివార్లకు 108 కలశములతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు.వాసవి మాత జన్మదిన సందర్భంగా 102 ఆర్యవైశ్య గోత్రికులచే ప్రత్యేక కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి మాత పారాయణం,శ్రీ లలితా మాత పారాయణాన్ని భక్తులు సామూహికంగా పటించారు.ఆలయ అర్చకులు గోపూజ,గణపతి పూజ,పుణ్యాహవాచనం, మంటపరాధన గణపతి హెూమం నిర్వహించారు.మహిళలు తమ ఇంటి వద్ద తయారు చేసుకోవచ్చిన 102 రకాల ప్రసాదాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి భక్తులకు వితరణ చేశారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.వివిధ వాసవి క్లబ్స్ సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు సింగిరికొండ సురేందర్,ఉపాధ్యక్షులు సింగిరికొండ రవీందర్ కోశాధికారి పోలా రాధాకృష్ణ కమిటీ సభ్యులు రాచర్ల కమలాకర్,కలకోట లక్ష్మయ్య,తోట శ్యాం ప్రసాద్,రాచర్ల వెంకటేశ్వరరావు పబ్బతి వేణుమాధవ్,చల్లా లక్ష్మీకాంత్, రాచకొండ శ్రీనివాస్,దేవరశెట్టి సత్యనారాయణ,రాచర్ల వెంకటేశ్వరరావు, పసుపర్తి కృష్ణమూర్తి,జ్యోతి,పల్లవి,పారేపల్లి జ్యోతి,స్వాతి,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు

# సేవలను సద్వినియోగం చేసుకోండి



**మేనేజర్ రవీందర్ కుమార్.**

రామన్నపేట మే 18 ప్రజా జ్యోతి: నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రామన్నపేట బ్రాంచ్ పరిధిలోగల జనంపల్లి గ్రామంలో ఎకౌంటు ఓపెనింగ్ క్యాంపెనింగ్ చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవీందర్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికైనా బ్యాంకు నందు అకౌంట్ లేనట్లయితే వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ జిరాక్స్ మరియు రెండు ఫోటోలు తెచ్చుకున్నట్లైతే ఎకౌంటు తీసి ఇవ్వడం జరుగుతుంది అనిహొబ్యాంకు ద్వారా జరుగు కార్యకలాపాల గురించి తెలియపరచడం జరిగింది. ముఖ్యంగా బ్యాంకు ద్వారా గోల్డ్ లోన్ కేవలం 10 నిమిషాలలో ఇవ్వడం జరుగుతుంది. ప్రస్తుతం ఒక తులం బంగారం తాకట్టుపై 50 వేల రూపాయల లోన్ ఇవ్వడం జరుగుతుంది.ఒక నెంబర్ కు 20 లక్షల రూపాయల వరకు బంగారం తాకట్టుపై లోన్ ఇవ్వబడును. బ్యాంకు ఖాతాదారులకు లాకర్స్ కేవలం 3సంవత్సరాల రెంట్ చెల్లించిన యెడల ఎటువంటి డిపాజిట్ లేకుండా లాకర్ ఇవ్వబడును. అంతేగాక బ్యాంకు ద్వారా భూమి తనకాపై, పై చదువులు చదువుట కొరకు, కోళ్ల పెంపకం,డైరీ ఫార్మ్ ,గొర్ల లోను, ట్రాక్టర్, వరి కోత మిషన్, మరియు తోటల పెంపకం, పట్టుపురుగుల పెంపకం, ఇంటిపై లోన్స్ ఇవ్వబడును అని సమావేశంలో తెలియపరచడం జరిగింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా తీసుకొనిన క్రాప్ లోన్స్ రెన్యువల్ చేసుకోవాలని తెలియపరచడం జరిగింది. ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్హొ ఉప్పల రవీందర్ కుమార్, సూపర్వైజర్ సాంబయ్యచారి,సంఘ కార్యదర్శి జంగారెడ్డి, బ్యాంకు సిబ్బంది హనుమంతు, శ్రీనివాస్, సాలయ్య ,మరియు గ్రామ పెద్దలు అక్కెనపల్లి సైదులు, సంకబుడ్డి వెంకటేశ్వర్లు, సింగం లింగస్వామి, బాత్క నరేష్, బైరు రామదాసు, మందడి నరసింహారెడ్డి,సంగిశెట్టి గణేష్, పోషబోయిన పాపయ్య,తన్నీరు బాలయ్య, పండుగ స్వామి, నక్క మల్లయ్య, బారిశెట్టి రాజు, పోషబోయిన లింగయ్య, మేడ బోయిన యాదయ్య, కోసని శ్రీశైలం ,మేడబోయిన అశోక్, గట్టు ఎల్లయ్య, కైరం కొండ సంజీవ కుమార్, మేడ బోయిన రమేష్ ,మరియు గ్రామ ప్రజలు, తదితరులు, సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## గిరిజన గురుకులలో స్పాట్ అడ్మిషన్స్

కొండ మల్లేపల్లి, మే 18 ప్రజా జ్యోతి: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల తక్షణ ప్రవేశము కొరకు 2023-24 విద్యా సంవత్సరమున పదవ తరగతిలో ఉత్తీర్ణులు అయిన విద్యార్థులకు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల అవంతిపురం, మిర్యాలగూడ నందు తేదీ:- 23-05-2024 నా బాలురకు మరియు తేదీ:- 25-05-2024 నా బాలికలకు స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా అడ్మిషన్లు తీసుకొనబడును అని నల్గొండ ప్రాంతీయ సమన్వయాధికారి కె.



లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్పాట్ అడ్మిషన్ కు హాజరగు విద్యార్థిని, విద్యార్థులు ఉదయం 9.00 గంటల నుండి తమ ఒరిజినల్ టి.సి, మేమో, స్టడీ %ఎ% కండక్ట్, కుల మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మరియు వాటి జిరాక్స్ ప్రతులు, ఆధార్ కార్డ్, మూడు కలర్ పాస్ పోర్ట్ సీజ్ ఫోటోల తో స్పాట్ అడ్మిషన్ కి హాజరు కావాలి అని వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

కొండమల్లేపల్లి మే 18 ప్రజాజ్యోతి: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ రోడ్డు నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై కొండమల్లెపల్లి వద్ద 16 వ తేది గురువారం రాత్రి కారు ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. నాగర్ కర్నూలు జిల్లా తెలకపల్లి గ్రామానికి చెందిన సంకెళ్ళ నారాయణ (65) కొండమల్లెపల్లి సాగర్ రోడ్డు లో గల హోటల్ లో భోజనం చేసి రోడ్డు దాటుతుండగా సాగర్ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న స్విఫ్ట్ కారు %ూూా 09జూా%7425 ఢీకొనడంతో తీవ్ర గాయలయ్యాయి. దేవరకొండ ప్రభుత్వాసుపత్రి కి తరలించగా వైద్యుల సూచన మేరకు హైద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు సంకెళ్ళ బీరయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొండ మల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి పేర్కొన్నారు.



## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్

మిర్యాలగూడ, మే 18, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మెటర్నిటీ విభాగం, ఎమర్జెన్సీ,ఇన్ పేషెంట్ విభాగం, మహిళల విభాగం, ఎముకల విభాగం పరిశీలించారు. రోగులతో మాట్లాడి ఏ విధంగా వైద్యమందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై శ్రద్ధ చూపాలని కోరారు. ఆసుపత్రి రికార్డులను, వైద్యుల, సిబ్బంది హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. 14 కోట్ల రూపాయలతో చేపట్టిన 100 పడకల ఆసుపత్రి గా విస్తరణ చేపడుతున్న నిర్మాణ పనులు త్వరితంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతి ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. ఎముకల విభాగంలో ఆర్థోపెడిసియన్స్ రమణారెడ్డి, చైతన్యల పనితీరును మెచ్చుకుని శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లాలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రులలో సేవలను మరింత అందించాలని, మంచి పేరు తీసుకు రావాలని, సమయపాలన పాటించాలని కోరారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సమరధ్ శ్రీనివాస్, ఆర్ఎంఓ డాక్టర్ రాంబాబు, పరిపాలన అధికారి ఖాన్, వైద్యులు సిబ్బంది ఉన్నారు.



## పట్టభద్రుల ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డిను గెలిపించండి

**దివ్యాంగుల సేవా సమితి నియోజకవర్గ అధ్యక్షుడు వేముల జోషఫ్**

మఠంపల్లి మే 18 ప్రజాజ్యోతి: ఖమ్మం నల్లగొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి ను భారీ మెజారిటీ తో గెలిపించాలని వికలాంగుల సేవా సమితి నియోజకవర్గ అధ్యక్షుడు వేముల జోషఫ్ స్థానిక మండల పరిషత్,ఎమ్మార్వో ఆఫీస్, వ్యవసాయ శాఖ ఆఫీస్, వికలాంగుల నాయకులతో కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టకాలంలో విద్యార్థులను,సామాన్య ప్రజలను ఆర్థికంగా,ఇతర విధాలుగా ఆదుకునే నాయకుడు ప్రభుత్వ ఉద్యోగాలు విడుదల ప్రభుత్వంతో కొట్లాడి చేయిస్తాడని అన్నారు.పట్టభద్రుల సమస్యలు తీరాలంటే,విద్యార్థులు ప్రభుత్వ ప్రయివేట్ సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులు,చదువుకున్న మేధావులు,పట్టభద్రులు అందరు కలిసి భారీ మెజారిటీతో రాకేష్ రెడ్డి ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రభుదాస్, వీరారెడ్డి సక్రు నాయక్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి

**కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులతో శనివారం నాడు సమీక్షించారు**

భువనగిరి,మే 18 (ప్రజాజ్యోతి): కౌంటింగ్ కేంద్రంలో ఫర్నీచర్ ఏర్పాట్లు,పత్రాల సీలింగ్,వివిధ దశలలో కావలసిన సిబ్బంది నియామకం,ఉత్తర్వులు స్కానింగ్ పనులు లేబర్ సూపర్వైజర్ల ఏర్పాట్లపై కేంద్రాలలో కావలసిన వసతులు,ఇంటర్నెట్, పవర్ సప్లయ్,త్రాగునీరు, టాయ్లెట్స్ టెంట్లు,బ్రేక్ఫాస్ట్,లంచ్,స్నాక్స్ తదితర ఏర్పాట్లు, కౌంటింగ్ స్టాఫ్,ర్యాండమైజేషన్,శిక్షణ తదితర కార్యక్రమాల పట్ల తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు,బెన్షాలోమ్,రెవిన్యూ డివిజనల్అధికారులు అమ రేందర్,శేఖర్రెడ్డి,భువనగిరి మున్సిపల్ కమీషనర్ రామాం జనేయులు,రెడ్డి,జిల్లా విద్యా శాఖ అధికారి నారా యణరెడ్డి, ఎలక్షన్ సెల్ సూపరిం టెండెంట్ రామ్మూర్తి,డి.టి.సురేష్, ఆర్.ఐ.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

